# వర్షాల వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి



**నేరేడుచర్ల ఆగస్టు16 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ..... గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని అలాగే ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరామని అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర మరియు ఇసుక తీసివేస్తానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాన్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వలదీన్న గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు

# ఎక్కువ కాలం పెండింగ్లో ఉన్న బాకీలపై ఒకేసారి రుణ విముక్తి

## కల్మలచెరువు కెనరా బ్యాంక్ ఖాతాదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి




**గరిడేపల్లి నవభూమి:**గరిడేపల్లి మండలం కెనరా బ్యాంక్ కల్మల చెరువు బ్రాంచి ఆవరణలో ది. 20న హనుమకొండ డివిజనల్ మేనేజర్ సమక్షంలో ఎక్కువ సంవత్సరాలు ఆగి ఉన్న మొండి బకాయిలు ఓకే సారీ చెల్లించే అవకాశం కల్పించారు (వన్ టైం సెటిల్మెంట్) తమ ఖాతాదారులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ వేణు కుమార్ కోరారు.

# లోలెవెల్ బ్రిడ్జితో తప్పని తిప్పలు

## వర్షం తగ్గిన వాగు తగ్గలే

## కోట్ల పనులు చేశారు..ఊరుతో సంబంధం ఉన్న బ్రిడ్జి మరిచారు



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గత మూడు రోజుల నుండి వర్షం కారణంగా ఊర చెరువు వాగు ఉధృతంగా ప్రవహించడంతో లో లెవెల్ గా ఉండడం వల్ల అందులో వచ్చిన చెట్లు చిక్కుకొనిపోయి జమ్ము చెత్త అగడంతో వర్షం ఆగిన వాగు తగ్గకపోవడంతో ప్రజలు ఊళ్లోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది గత రెండు రోజులుగా తమ పనులు చేస్తున్న ఎప్పటికప్పుడు వచ్చిన చెత్త బ్రిడ్జ్ లో ఇరుక్కుపోవడంతో మరల బ్రిడ్జి పైకి నీరు వస్తూనే ఉంది . అధికారంలో ఉండి గత ఐదు సంవత్సరాలుగా కోట్ల రూపాయల పనులు చేశామని మా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఎన్నోసార్లు తెలిపారు.అన్ని పనులు చేసిన ఊర్లోకి వెళ్లడానికి లో లెవెల్ బ్రిడ్జి ప్రధాన మార్గమైన పట్టించుకోలేదని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టలేదని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**గరిడేపల్లి-నవభూమి:** గరిపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పేద కుటుంబాలకు అనారోగ్య కారణాలతో చితికి పోతున్న వేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా శనివారం ఆరు లక్షల రూపాయల చెక్కులను జానపాటి వినోదు కట్టబోయిన మంగమ్మ ఒట్టే వెంకన్న ఆనంద్ ధనమ్మ సల్ల చంద్రమ్మ అమరపు చిన్న మట్టయ్య మహేశ్వర కు దుర్గయ్య వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించి వారిని ఆదుకున్నారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆ చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాను జడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య ,మాజీ సర్పంచ్ మూల గుండ్లసీతారాం రెడ్డి విజయ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆరే కృష్ణారెడ్డి గుండ్ల సత్యనారాయణ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకురి, కృష్ణ ప్రసాద్ నెట్టే నరసింహారావు బొలగని సైదులు నవీను బాల్న నరసింహారావు కృష్ణారెడ్డి మూలగుండ్ల సుధాకర్ రెడ్డి గుండ్ల సత్యనారాయణ రెడ్డి ఆదిమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**భూదాన్పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:**పురపాలక కేంద్రంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు గోపిక వేషధారణలతో పాఠశాలలో అలరించగా ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కృష్ణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ప్రారంభించక ఈ సందర్భంగా విద్యార్థులు ఉట్లు కొట్టేకార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్కృతిక ఉత్సవాల్లో విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కళావతి, ఉమా, అర్చిత, కుసుమాంజలి, స్పందన, సంధ్యారాణి ,స్వప్న, భానుచంద్రిక ,పావని, సంతోష,మేఘమాల ,దీపిక, శిల్ప ,పూజ, నందిని, అంజలి, రమ్య, కీర్తన తదితరులు ఉన్నారు.





## ఉపాధ్యాయులు విధి నిర్వహణలో

# అంకిత భావంతో పనిచేయాలి

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 16:-** తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్సీ నివాసంలో జిల్లా ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు (అందుకున్న దామరచర్ల బాలాజీనాయక్ ను శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ లు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధినిర్వహణలో బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలన్నారు.అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ దామరచర్ల, మిర్యాలగూడ, నిడమనూరు, త్రిపురారం, మండల విద్యాధికారులు ఎం. బాలాజీనాయక్, బాలు నాయక్, వెంకన్ననాయక్, రవినాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, గౌతమ్ నాయక్, నాగమణి లకు సభ్యత్వాన్ని ఇచ్చి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఏర్పాటుయిన నాటి నుండి నేటి వరకు గిరిజన ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం చేయించడంలో ముందుంజలో ఉందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల రిజర్వేషన్ లో అడక్వసి విధానాన్ని రద్దు చేయాలి, అంట్రైన్డ్ ఉపాధ్యాయులకు డేట్ ఆఫ్ అక్వైరింగ్ ను తొలగించాలి,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి, ఉన్నత విద్యాభ్యాసం కోసం జీఓ నెంబర్ 342 ను అమలు చేయాలి, ఉపాధ్యాయులకు



డిప్యూటీఈవో, ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ పదోన్నతులను కల్పించాలన్నారు. కార్యక్రమంలో టి జి యుఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులునాయక్ వస్రాంనాయక్, టిజి యుఎస్ జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సూర్యాపేట ప్రధాన కార్యదర్శి కొర్ర బగ్గులాల్ నాయక్, లింగానాయక్, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల బాధ్యులు, సభ్యులు వడిత్య వెంకట్రాంనాయక్, తులసి రామ్నాయక్, రాందాస్ నాయక్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, హేమానాయక్, స్కైలాబ్ నాయక్, హరి నాయక్, పంతులునాయక్, భాషానాయక్, శ్రీను, గిరి నాయక్, నెహ్రూనాయక్, సేవియానాయక్, విద్యాచందర్ నాయక్, భగవాన్ నాయక్, కిరణ్ నాయక్, జవహర్ లాల్ పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- సాగర్ఎమ్మెల్యే రఘువర్ రెడ్డికి శ్రీకృష్ణ విగ్రహం బహుకరించిన రమేష్ యాదవ్





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 16:-** శ్రీకృష్ణ జన్మష్టమి పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీకలని, జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం ద్వారా మహాభారత పర్వంలో శ్రీకృష్ణుని ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు అందించవాల్సిన బాధ్యత నేటి తరం పౌరుల మీద ఉన్నట్లు పేర్కొన్నారు. కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీకలుగా ఉట్లు కొట్టే సాంప్రదాయమన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగుల బిక్షం, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, చిమట మదార్, పొదిల వెంకన్న, కట్టబోయిన నాగార్జున, జంగా లక్ష్మణ్ యాదవ్, నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, పార్థసారథి , గోపి, కట్టబోయిన లక్ష్మణ్, జడ రాములుయాదవ్, నవీన్ కుర్ర శివప్రసాద్, అంజి, గుడిపాటి లలిత, పొదిలి నళిని, మహేశ్వరి, స్వప్న, మంగ, వివేక్ , హర్షిత, కావ్య గణేష్ ,నిఖిల్ పాల్గొన్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డికి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయవీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ కృష్ణుణి విగ్రహాన్ని అందజేసి రాజా రమేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు తప్పనిసరి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ని కలిసిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం సమితి ప్రతినిధులు

**జన్నారం, నవభూమి:-** నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం సమితి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఇటీవల అమలు చేసిన పలు కార్యక్రమాలు మరియు అడ్వైజర్ కమిటీ వేసిన తెలంగాణ ప్రభుత్వం కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి తరుపున కృతజ్ఞతలు తెలిపామని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి ఆ సంఘం నాయకులు గల్ఫ్ బోర్డులో పలు అంశాలు చేర్పించి త్వరగా గల్ఫ్ బోర్డు ప్రకటించేలాగా కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రత్యేకంగా "గల్ఫ్ సంక్షేమ బోర్డు" ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు.2024 ముందు గల్ఫ్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలాగా చూడాలని అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉచిత వైద్యసేవలు.తిరిగి వచ్చిన కార్మికులకు ఉద్యోగావకాశాలు ఇంకా కొన్ని అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ



సేషన్లో వుడ్ కార్మిక తరపున నా వాయిస్ వినిపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేపూరు గోపాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహమ్మద్ హసన్,జిల్లా ఇంచార్జ్ పెట్టం రమేష్,జిల్లా అధ్యక్షులు ఎరుకల రమేష్ గౌడ్,మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య రెడ్డి, మండల నాయకులు మెరుగు సత్తి గౌడ్,కొండూకూరి ప్రశాంత్,నగేష్,మురుగుట్ల శేఖర్,కుదురుపాక రాజన్న,సంపత్, మల్లేష్,గంగాధర్, సాట్ల సత్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను

# సద్వినియోగం చేసుకోవాలి

**సిరిసిల్ల ఆగస్టు 16 నవభూమి బ్యూరో :** దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బై పాస్ రోడ్ లో ఉన్న డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ ను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న దివ్యాంగుల తో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి టర్నోవర్ పెంచడానికి అన్ని ప్రభుత్వ వాహనాలను ఇక్కడే డీజిల్ పెట్రోల్ పోయించుకోవాలని అందరికీ సూచించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వ్యక్తిగత వాహనాలు ఇక్కడ లభించే నాణ్యమైన, డీజిల్ పెట్రోల్ని తీసుకొని దివ్యాంగులకు ఆర్థిక పునరావాసంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపు ఇచ్చారు. అలాగే ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి వ్యాపార దృక్పథంతో మరింత ముందుకు వెళ్లడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రం తనిఖీ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం గురించి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.. లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.



# ఘనంగా నల్ల పోచమ్మ దేవి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం గణపతి పూజ దైవజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మెరుగు గోపాల్ చైతన్య లత దంపతుల ఆధ్వర్యంలో మహా మదన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్కూరి పాండు రంగం గౌడ్ మాట్లాడుతూ ఆదివారం అమ్మవారికి బోనాల మహొత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు .సాయంత్రం వేళ పోచమ్మ వాడ యూత్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు డబ్బికా సహేష్, భోగ చంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్ ప్రధాన కార్యదర్శి బోడిగలింగం గౌడ్, కోశాధికారి మాటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శిలు బోడిగే బాబుగౌడ్, శెట్టి శ్రీనివాస్, వంగూరి పాండు, కీర్తి భాస్కర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నేతాజీ యువజన సంఘం ఆర్థిక సాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మరణించిన బింగి బాలరాజు దంపతుల కుమార్తె, కొడుకు పదివేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండులను, ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చేరాల హిందుజ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్నిఅధ్యక్షుడు గునిగంటి రమేష్ ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు నేతాజీ యువజన సంఘం అండగా నిలబడ్డానికి ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సంస్థ ఉపాధ్యక్షులు డబ్బికారు సాహెష్, వేముల పాండు, కుడి కాల రామ్ నరసింహ ,ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి వంగూరి రాజు, సహాయ కార్యదర్శిలు చెరుకు ఆనంద ,వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్ , ముప్పిడి శ్రీనివాస్, క్రీడల కార్యదర్శిశెట్టి నాగరాజు, క్రీడల సహాయ కార్యదర్శులు వంగూరు శేఖర్, మస్నం ప్రసాద్, సంస్కృతిక కార్యదర్శి కీర్తి సంజీవ ,సభ్యులు కీర్తిశేకర్, కుడికాల శ్రీను, బోడుగ సాయి, శెట్టి మణికంఠ, చెక్క సాయి ప్రకాష్, చరణ్, సిద్ధూ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మన గాన కోకిల రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి

## రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందిన పెద్దపంగా నవ్య



**నేరేడుచర్ల ఆగస్టు16 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండలం హైదరాబాదులోని చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీలో భాగంగా సెమీఫైనల్ లో పాటల పోటీ కార్యక్రమంలో మొదటి విజేతగా ఎంపికైన మన సూర్యపేట జిల్లా వాసి పెద్దపంగ నవ్య సోమవారం గ్రామం నేరేడుచర్ల మండలం సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందినందుకు గాను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.

# ఓవైపు భారీ వర్షం...మరోవైపు చిన్నపాటి వ్యాపారుల జీవన పోరాటం

**జన్నారం, నవభూమి:-** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దినసరి వ్యాపారులు కార్మికులు పనిచేస్తూ ప్రజల అవసరాలు తీరుస్తున్నారు. శనివారం ఉదయం మండల కేంద్రంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో మరోవైపు కొందరు చిన్నపాటి వ్యాపారులు కూరగాయలు, అరటి పండ్లు, ఫుట్ పాత్ టిఫిన్ సెంటర్లు వారి చిన్నపాటి వ్యాపారాన్ని నడుపుకున్నారు. రోజు రోజు తమ చిన్నపాటి వ్యాపారాలు కొనసాగితేనే కుటుంబం గడుస్తుందని పలువురు చెబుతున్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు



**సిరిసిల్ల ఆగస్టు 16 నవభూమి బ్యూరో:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వేల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ నెల 16 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు.జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్ , క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**చిన్నంబావి ఆగస్టు 16 నవభూమి :** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్, పెద్దమరుర్ గ్రామాలలో కృష్ణాష్టమి వేదికలను ముందుగా పూజా కార్యక్రమం శ్రీకృష్ణ దేవాలయంలో కల్యాణం నిర్వహించరు చిన్నపిల్లలు కృష్ణుని వేషధారణ ధరించడం జరిగింది అనంతరం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది బాణ భజంత్రీ కోలాటలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది శ్రీకృష్ణున్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రజలు కష్టాలను అధిగమించి ముందుకెళ్లాలని కష్టాలు ఎల్లకాలం కాదు కొద్ది కాలం మాత్రమే ఉంటాయని ప్రజలు గుర్తురిగి నడుచుకోవాలని భగవద్గీత పారాయణం చేయాలని అందులో ఉండేటటువంటి సారాంశాన్ని తెలుసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు, యాదవ బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి: సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల, ఆగస్టు 17 నవభూమి:** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం పార్టీ మండల కార్యాలయంలో కామ్రేడ్ ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకపోవడం, బీసీల పట్ల వ్యతిరేక భావజాలాన్ని బహిర్గతం చేస్తోందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని డిమాండ్ చేశారు. కానీ గవర్నర్ బీజేపీకి తలొగ్గి బిల్లుపై నిర్ణయం తీసుకోవడం లేదని విమర్శించారు.తెలంగాణ నుండి బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు పార్లమెంట్ లో నోరు విప్పడం లేదని , కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేము అని చెప్పడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.బండి సంజయ్ బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీహార్లో జరుగుతున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి రావడానికి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులు,గిరిజనులు, మైనార్టీలు, అణగారిన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, మనువాద భావజాలంతో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని తెలిపారు.బీసీల రిజర్వేషన్లను రద్దు చేయాలనే బీజేపీ యత్నాలను ప్రజలు అర్థం చేసుకుని, పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని, ఎండాకాలం వరి బోనస్ డబ్బులు వేయాలని, కొంతమంది రైతులకు రైతు భరోసా అందలేదు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సిపిఎం స్వతంత్రంగా పోటీ చేస్తుందని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల కృష్ణయ్య,మహబూబ్ బాషా, రవి ప్రసాద్, మండల కమిటీ సభ్యులు బాలగౌడ్, వి కృష్ణయ్య, సిహెచ్ వెంకటయ్య, జక్కుల ఆశన్న, ఖాజా హుస్సేన్, ఈశ్వర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:**కాటారం సబ్ డివిజన్ పరిధి లోని ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ కు శనివారం రోజున నూతన కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు,ఎలక్షన్ అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాటారం సబ్ డివిజన్ కిసాన్ సేవా సంఘం అధ్యక్షులుగా తోట సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి నిడిగొండ చెన్న కేశవ్,కోశాధికారి ఇప్పలపల్లి దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యక్షులుగా సంబరాతి అనిల్,నార రమేష్ లు, సంయుక్త కార్యదర్శి జాగరి రాజబాపు,పయ్యావుల నరేశ్ లు,సహాయ కార్యదర్శిగా పెండ్లి రత్నాకర్, ఇనుకొండ సంపత్ రెడ్డి లను,ప్రచార కార్యదర్శిగా దానం రంజిత్,ముఖ్య సలహాదారులుగా గడ్డం శంకర్ లింగం,తోడే అనిల్ రెడ్డి లను,కార్యవర్గ సభ్యులుగా ఏం.రమేష్,టి.శరత్,వి.రాకేష్ రెడ్డి, ఎస్కే.గౌస్,ఎన్.రమేష్, సిఎచ్.ఓదెలు, కె.మహేష్,బి. రమేష్,ఐ.శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎలక్షన్ అధికారులుగా తోడే అనిల్ రెడ్డి,దాసరి రాజన్న,గడ్డం శంకర్ లింగం లు వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ సబ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ,యూనియన్ అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందించి,సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఇందిరమ్మ రాజ్యంలో

# సంక్షేమ అభివృద్ధికి పెద్ద పీట





**చేవెళ్ల, ఆగస్టు 16,నవభూమి:** పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క , ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యతో కలిసి చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ముడిమ్యాల నుండి మల్కాపుర్ వరకు 3కోట్ల 35లక్షల బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం లో 1కోటి 30లక్షల తో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను(చేవెళ్ళ మెయిన్ రోడ్డు నుండి గ్రామానికి వేళ్ళే రోడ్డు) ప్రారంభించారు. నవాబు పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనం, బీసీ కమ్యూనిటీ హాల్, పశు వైద్యశాల భవనం, డ్వాక్రా భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ భవనం గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభిచారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లాగ నిర్వహిస్తున్నరని అన్నారు. రెండింటికి నిధులు కేటాయిస్తూ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ను కూడా అభివృద్ధి చేస్తూ గతంలో ఎన్నడు లేనివిధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఇస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకనే బిఆరెస్ ఎద్దే ఆందోళన చేస్తుందని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అల్ల కల్లోలం అయిందని అన్నారు. హైదరాబాద్ ను మేమే అభివృద్ధి చేశామని బిఆర్ఎస్ చెప్తున్నదని, నగరంలో చిన్న వర్షం నీటికే నాలాలు పొంగి ఇండ్లు నీటిలో మునిగాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరం పూర్తయ్యిందని, అయినప్ప టికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ చేవెళ్లను అభివృద్ధి చేసుకోలేక పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వహయంలో ప్రభుత్వం చేవెళ్ళ అభివృద్ధికి కృషి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలొ గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం సిసి రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, నాలా రోడ్లు, గ్రామపంచాయతీ నూతన భవణాలను ఇచ్చిందన్నారు. మునుముందు గ్రామాల అభివృద్ధికి మరింత నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గుజ్జులకు కూడా నిధులు ఇస్తామని తెలిపారు. హ్యామ్ ప్రాజెక్ట్ మోడల్ రోడ్లకు టెండర్లు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశం, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ దర్శన్,కటేశం, సన్నపు వసంతం, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, నాయకులు పెంటయ్య గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, పడాల ప్రభాకర్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో వీపనగండ్ల గురుకుల పాఠశాలను సందర్శించిన,, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్





**వీపనగండ్ల, ఆగస్టు 17 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఎస్సీ గురుకుల పాఠశాలను మండల కేంద్రంలో వసతులు లేని కారణంగా కొత్తకోటలో నిర్వహిస్తున్న సంగతి ఇంతకుముందు తెలిసిందే. ప్రస్తుత విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందడానికి వస్తున్న విద్యార్థులకు వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్ కొత్తకోట పరిసర ప్రాంతాల్లోని ఇతర జూనియర్ కళాశాలకు పంపిస్తున్నారని ఇది విద్యార్థులకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని మండల రైతు బంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, యువ నాయకులు ముంత శివ యాదవ్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం అయ్యారు. తమ పిల్లలను ఈ కళాశాలలో ప్రవేశం తీసుకుంటుంటే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వారి బాధను చెప్పుకున్నారు. సమస్య పైన స్పందించిన బారాస నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయంతో మాట్లాడగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నదని విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా వసతులు లేవని చెప్పగా బారాస నాయకులు బిల్డింగ్ యజమానితో మాట్లాడగా ఒకటి రెండు నెలలలో తరగతులకు గదులు నిర్మిస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయునితో విద్యార్థులను వసతులు లేని కారణంగా ఇతర ప్రాంతాలకు తరలించవద్దని త్వరలోనే బిల్డింగ్ యజమాని తరగతుల గదుల నిర్మాణాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువు ఆగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. సమస్య పైన స్పందించిన బారాస నాయకులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, యాదవ్ శేఖర్,బాలకృష్ణ,చంటి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మీసాల శీను,డప్పు నాగరాజు,పాము నాగులు,మీసాల గంగోలి,పాల్, తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగుల హక్కుల పోరాట సమితి సదస్సును

# విజయవంతం చేయాలి

◆ కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ



**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలో గల వికలాంగుల హక్కుల పోరాట సమితి డివిజన్ స్థాయి సమావేశం శనివారం రోజున మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అధ్యక్షతన మండల కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎస్ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీలు రుద్రారపు రామచందర్ మాదిగ, దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి లు హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 20 వ తేదీన పెద్దపల్లి జిల్లా మంథని లో జరుగబోయే వికలాంగుల హక్కుల పోరాట సమితి సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కాటారం డివిజన్ లోని ఐదు మండలాల గ్రామాలలో ఉన్న గ్రామ కమిటీలు,వికలాంగులు, వృద్ధులు,వితంతువులు, పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.వృద్ధులకు,వితంతువులకు 4,000/- రూపాయలు,వికలాంగులకు 6,000/- రూపాయల పెన్షన్ సాధించే దిశగా ఈ సన్నాహక సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్,మాదిగ మండల సీనియర్ నాయకుడు చిట్యాల సమ్మయ్య,కాటారం మండల వికలాంగుల అధ్యక్షుడు గోగు రవీందర్,మహాదేవపూర్ మండల వికలాంగుల అధ్యక్షుడు సమ్మయ్య,కాటారం మండల మహిళా అధ్యక్షురాలు దేవక్క, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ మరియు వృద్ధులు,వికలాంగులు, వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 16:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలో మున్నూరు కాపు సభ్యులు సమావేశం ముఖ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కర్ర పెద్దన్న ముత్తారం, మండల అధ్యక్షులు తాడేం సారయ్య,కార్యదర్శి గంట యాకయ్య, ఉపాధ్యక్షులు నాసం మధుసూదన్,ప్రచార కార్యదర్శి దిండిగాలా వెంకన్న, సహాయ కారదర్శి పడకంటి సంపత్,కోశాధికారి సిద్ధం భాస్కర్,సలహా కమిటీ సభ్యులుగా:గుండా పిచ్చయ్య,కర్ర భాస్కర్, వీరమళ్ళ లలిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పూరషోత్తం,జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి లు అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి రామెష్, జనగామ జిల్లా కార్యదర్శి తాడేం రవి, సీనియర్ సభ్యులు కొండపల్లి కుమారస్వామి, జక్కుల రవీందర్, సభ్యులు సిద్ధం నాగరాజు, కొంతం బిక్షపతి, సిద్ధం వాసుదేవ్, సిద్ధం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీలకు కుట్టు మిషన్ల పంపిణీ

### చేసిన ప్రభుత్వ విప్‌కు ధన్యవాదములు తెలిపిన కోనరావుపేట మండలఅధ్యక్షులు ఫెరోజ్ పాషా



**సిరిసిల్ల ఆగస్టు 16 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల ముస్లిం మైనార్టీ మహిళలకు క్రిస్టియన్లకు చాలా రోజులుగా ఎదురు చూస్తున్న కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ గారికి మైనారిటీ శాఖ అధికారులకు పేద ముస్లిం మహిళలకు జీవనోపాది కల్పించిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కోనరావుపేట మండల అధ్యక్షులు ఫెరోజ్ పాషా, మరియు వివిధ మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు,, శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారి



**వీపనగండ్ల ఆగస్టు 17 నవభూమి :**వీపనగండ్ల మండలలో ఆయా గ్రామాలలో గోకులాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణ, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. గ్రామాల్లో ఉట్టి పోటీలు ఉత్సాహంగా సాగాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.

## జలమయమైన కాలనీలను పరిశీలించిన ఈవో రాహుల్



**జన్నారం,నవభూమి :-** శనివారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు మండలం కేంద్రంలోని పలు కాలనీలు పూర్తిగా జలమయమైనాయి. శ్రీలంక కాలనీ, బుడగ జంగం కాలనీ,గాంధీనగర్ పలుకాలనీలను పరిశీలించారు శ్రీలంక కాలనీలో వరద నీటిలోనే వెళ్లి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. గాంధీనగర్ డ్రైనేజీలో వరద నీటితో పూర్తిగా నిండిపోయిన డ్రైనేజీలను పారిశుద్ధ్య సిబ్బందితో తక్షణమే పుడికా తీయించారు. రోడ్లపై వరద నీరు నిలవకుండా సాధ్యమైనంతవరకు సిబ్బందితో వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.

## పునరావాస కేంద్రాలకు బుడగ జంగం కాలనీవాసులు




**జన్నారం, నవభూమి:-** గత రెండు రోజులుగా కూర్చున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీవాసులను పునరవాస కేంద్రాలు పిఆర్టియు భవన్ ఆశ్రమ పాఠశాలకు తరలించినట్లు పంచాయతీ ఈవో రాహుల్ శనివారం తెలిపారు ఇంటిలోకి నీరు చేరిన కుటుంబాలను సురక్షిత కేంద్రంలో తరలించి వారికి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష, ఎంపీడీవో ఉమర్ షరీఫ్,ఎంఈఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరాంపల్లి యువత ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధి లోని దేవరాంపల్లి గ్రామంలో శనివారం రోజున గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లు వోన్న వంశవర్ధన్ రావు,నవీన్ రావు, రాహుల్ రెడ్డి,గ్రామ ప్రముకులు కామిడి ప్రమోద్, కొండపర్తి మురారి లు సహాయ సహకారాలు అందజేసారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిలమారి రమేష్,గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేశారు.ఉట్టి కొట్టిన వారిలో పర్సవెన హర్షవర్ధన్,జనగాం రాజబాపు లకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.





# పూలే జాతీయ అవార్డుకు ఎన్నికైన ప్రభుత్వ పాఠశాల హిందీ పండిట్ మల్లారపు శంకర్‌కు సన్మానం



**రామగిరి, ఆగస్టు 16 నవభూమి న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తూ మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎన్నికైన హిందీ పండిట్ శ్రీ మల్లారపు శంకర్ ను కల్వచర్ల గ్రామ పుర ప్రముఖులు చేనేత కండువాతో శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విద్యా బోధన చేస్తూనే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ గా అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎన్నికైన శంకర్ తమ గ్రామ పాఠశాలలో పనిచేస్తున్నందుకు అభినందిస్తూ, గౌరవంగా సన్మానించినట్లు తెలిపారు. మునుముందు వారి సేవలను గ్రామంలోని విద్యార్థులను, వారి శిక్షణలో మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆశిస్తూ, వారు మరిన్ని అవార్డులతో గౌరవం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ సర్పంచులు బూర్గు శంకర్ గౌడ్, దేవరామస్వామి, మాజీ ఎంపీటీసీ కొట్టి సందీప్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, నాయకులు చొప్పరి రాజయ్య, బూస బాపన్న, మేకల మారుతి, రొడ్డ సంపత్, అనవేని మొగిలి, తాటి రవీందర్ గౌడ్, పింగిలి సుధాకర్, పాఠశాల ప్రధానాచార్యులు దేవల్ల వనజ, చంద్రశేఖర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, సత్యవతి, వేణుగోపాల్, దేవేందర్, ఆకుల శ్రీనివాస్, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తోటి మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 16:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించిన 10%ష్ట% క్లాస్ 1993-94 బ్యాచ్ కి చెందిన క్లాస్మేట్ చిట్యాల సంపత్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా,మృతుని స్నేహితులందరూ కలిసి రూ. 40వేల ఆర్థిక సహాయన్ని బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు డివిఆర్ శర్మ, వెంకటేశ్వర్రావు, నాగరాజు, శ్రీను, లక్ష్మణ్, సొమ్మల్లు, పరమేశ్వర్, ప్రవీణ్, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణలో సీతానగర్ గౌడ సంఘం నాయకులు



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 16, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణంలో శనివారం జరిగిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో గూడూరు మండలం సీతానగర్‌కు చెందిన గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆత్మగౌరవంతో కూడిన ఈ వేడుకకు సంఘ అధ్యక్షుడు బాలగాని మల్లన్న గౌడ్, ఉపాధ్యక్షుడు కక్కెర్ల రవి గౌడ్, కార్యదర్శి గావిని రఘు గౌడ్ హాజరై పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నాలం వెంకటేష్, లింగాల రాజు, పులి విజేందర్, పగిడిపల్లి రాము, పాలకుర్తి ఐలయ్య, కక్కెర్ల స్వామి, చెక్కుల వెంకన్న, గుండగాని బాలకృష్ణలు పాల్గొన్నారు. గ్రామ గౌడ సంఘ పెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం గౌడ సంఘ సభ్యులు, ప్రముఖ విద్యావేత్త గునిగంటి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడులకు గర్వకారణమని, ఆయన ఉద్యమాలు, ధైర్యసాహసాలు ఈనాటి తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం అలుపెరగకుండా పోరాడిన పాపన్నను స్మరించుకోవడం ప్రతి గౌడ వర్గానికీ గౌరవ విషయమని పేర్కొన్నారు. గౌడ సంఘం ఐక్యత, అభివృద్ధి, యువత శక్తిని సామాజిక సేవల వైపు మళ్లించడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ వేదికగా గౌడ సామాజిక చైతన్యం మరోసారి చాటి చెప్పినట్టు ఈ కార్యక్రమం ఘనత సంతరించుకుంది.

# గిరిజన గురుకుల పాఠశాలలో తక్షణ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రధానోపాధ్యాయుడు ఎచ్.రాజేందర్

**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో 2025 - 26 సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎచ్. రాజేందర్ ఒక ప్రకటనలో తెలియ జేసారు. రీజనల్ కో ఆర్డినేటర్ హరి సింగ్



ఆదేశాల మేరకు ఈ స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపాడు. కాటారం గిరిజన బాలుర పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు,బాలికల పాఠశాలలో ఆరు,ఎనిమిది,తొమ్మిది తరగతుల విద్యార్థులకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 18 వ తేదీన ఇంచర్ల లోని ఎర్ర గట్టమ్మ వద్ద గల గురుకుల పాఠశాలలో ఆధార్ కార్డు,కులం, ఆదాయం,స్టడీ సర్టిఫికెట్స్ తో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని తెలియజేశాడు. ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్నవారు కూడా అర్హులేనని,ఇట్టి అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎచ్.రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్, పెద్దపల్లి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే గుజ్జులా రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం రోజున కాటారం మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి మరియు మండల బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

◆ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్,బసుక.శివరాజ్ యాదవ్

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(16)** పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని వ్యవసాయ కమిటీ ఛైర్మెన్, బసుక. శివరాజ్ యాదవ్ తెలిపారు. ఈస%శీ%దర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకృష్ణాష్టమి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదినవేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.







ఈవేడుకలో శ్రీకృష్ణుడి రథోత్సవం బస్టాండ్ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ వరకు సాగిందన్నారు. ఇందులో ఒగ్గు కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలతో, బాణాసంచా ధ్వనులతో, అత్యంత భక్తిశ్రద్ధలతో సాగిందన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషాధారనతో అలరించి,కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు,తర్వాత చిన్నారులచే ఉట్లను కొట్టే కార్యక్రమం నిర్వహించారు,అనంతరం ఈకార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక శివరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పులిహోర, స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం చిన్నారులకు బహుమతులను అందచేశారు, చివరగా ఈవేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడంలో సహకరించిన ప్రింట్ ఎల్రక్టానిక్, పోలీస్ శాఖ వారికి, ప్రతి యాదవ సభ్యునికి పేరు పేరునకృతజ్ఞతలుతెలియచేసారుఈకార్యక్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకమిటీముఖ్యనాయకులు కనుగంటి ముత్తయ్య యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బసుక సిద్దిరాజ్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ బల్దే సిద్దిలింగం,వారాల రమేష్, తోటకూరి పాండు కృష్ణ, సాధం రాజయ్య,బక్క నాగరాజ్ , కాస భాస్కర్, మారబోయిన పాండు సింగారి ప్రశాంత్, బోద నరేందర్ సంపత్,చౌదరపల్లి శేఖర్, బిక్షపతి, మారబోయిన.ప్రకాశ్,శ్రీనివాస్, రవి సాదం.మధు,సతీష్,ప్రభాకర్,రాజు రవి యాదవ్,లింగయ్య,రాజేష్,రమేష్, కులసంఘాలనాయకులు, శ్రీకృష్ణుడు భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

### యాదవ సంఘం ఆధ్వర్యంలో

# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రోజున గారెపల్లి యాదవ సంఘం,శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యములో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఉత్సవ విగ్రహాల తో స్వామి వారిని రథంలో గారెపల్లి లోని పుర వీధుల్లో మహిళల నృత్యాలతో,కోలాటాలతో, భజన భక్తులు స్వామి వారి సంకీర్తనలతో,భక్తి శ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో యువకులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఉట్టి కొట్టే కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యాదవ సంఘం లోని యువత పిరమిడ్ ఆకారం ఏర్పాటు చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఉట్టి నీ తయారు చేసిన యాదవులు సుమారుగా మూడు గంటల పాటు యువకులు,భక్తులు,మహిళలు రోడ్ పై చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టిన విజేత రాకేష్ కు యాదవ సంఘం అధ్యక్షుడు తోటల శ్రీశైలం 3,116/- రూపాయల బహుమతిని అందజేశాడు. ఈ కార్యక్రమంలో గారెపల్లి యాదవ సంఘం సభ్యులు,హనుమాన్ స్వాములు,భక్తులు,మహిళలు,పెద్ద సంఖ్యలో యువకులు,చుట్టూ ప్రక్కల గ్రామాల వారు కూడా వచ్చి ఈ రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున గారెపల్లి యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.







# పొంగిపొర్లుతున్న వాగులు రాకపోకలు బంద్

**మహాముత్తారం ఆగస్టు16 నవ్వభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని బోర్లగూడెం, మహాముత్తారం పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజల రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. అటు కేశవపూర్ పెగడపల్లి గ్రామాల మధ్య పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో దాదాపు 20 గ్రామాల ప్రజల రాకపోకలు బంద్ అయినవి. ఇటు మహాముత్తారం యామనపల్లి గ్రామాల మధ్య అలుగువాగు ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు రావలసిన అధికారులు మరియు ప్రజల రాకపోకలు బంద్ కావడం జరిగింది. వర్షకాలంలో ప్రతి ఏటా లోలెవెల్ కాజ్ వేలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. మండలంలో ఈ రెండు లోలెవెల్ కాజ్ వే లు ఓ పెద్ద సమస్యగా మారి రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఇదివరకే ఈ వాగులపై అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా లోలెవెల్ కాజ్వేలు తొలగించి హైలెవెల్ కాజ్వేల్ నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 16:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం దుబ్బ తండా కి చెందిన, యూత్ అధ్యక్షులు హపావత్ నరేష్ తండ్రి హపావత్ శక్రు నాయక్ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా,బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుని ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దశ దిన కర్మలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి డాక్టర్.గడ్డం వివేక్

**భూపాలపల్లి,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలం వల్లెంకుంట గ్రామంలో శనివారం రోజున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్.గడ్డం వివేక్ పర్యటించారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి తల్లి అయిత లక్ష్మీబాయి ఇటీవల కాలంలో అనారోగ్యం తో మృతి చెందగా,వారి దశ దిన కర్మ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. లక్ష్మీ బాయి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని,తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన బ్యాంకు మేనేజర్‌కు ఘనసన్మానం





**కాటారం,ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ వాస్తవ్యులు దుంపల వెంకటరాజం తాడిచేర్ల కెడిసీసీ శాఖలో బ్యాంకు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తన విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరచి నందుకు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయినందుకు గాను స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నుండి ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య వారి స్వగృహంలో దుంపల వెంకట్రాజం ను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం రమేష్ రెడ్డి,ఆత్మకూరి కుమార్ యాదవ్,నవీన్,నందు,అలీం తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించిన అభిగౌడ్

### జిల్లా ఆర్టీఏ కార్యాలయ సభ్యులు చిలువేరు.అభిగౌడ్

**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(16):** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు కార్తీక్,జిల్లా సెక్రటరీ అజయ్ ల ఆధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ కార్యాలయ సభ్యులు చిలువేరు అభి గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం అధికారికంగా మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం జరిగిందని అభిగౌడ్ తెలిపారు ఈకార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జిల్లానాయకులు హరీష్, ప్రేమ్ ,శివశంకర్,సంతోష్, సతీష్ లు పాల్గొన్నారు.



# డాటా ఆపరేటర్ శ్రీనివాస్కు అవార్డుపొందడంఅభినందనీయం

### హార్టీ కల్చర్ జిల్లా అధికారి బి. శ్రీధర్ రావు



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(16)** హార్టీ కల్చర్ కార్యాలయంలో డాటా అపరేటర్ జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న వడ్డేపల్లి.శ్రీనివాస్‌కు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల.ఐలయ్య,జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశ%శీ%సా పత్రాన్ని పొందడం ఎంతో అభినదనియమని జిల్లా అధికారి బి.శ్రీధర్ రావు కొనియాడారు. ఈసందర్భంగా కార్యాలయ అధికారి సందీప్, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్,ప్రశాంత్,సీనియర్ అసిస్టెంట్,స్వాతి,సాయిరాం కుమార్,భాస్కర్,లక్ష్మిలతో పాటు సిబ్బంది కార్యక్రమ%శీ%లో పాల్గొని అభినందించారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 16:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అయినటువంటి జీట్టబోయిన నాగరాజు గారి నానమ్మ జిట్టబోయిన సోమక్క అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



